ప్రజాశక్తి

మంగళవారం 12 సెప్టెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మహిళా కార్యకర్తను ఈడ్చుకెళ్తున్న పోలీసులు

అనకాపల్లి జిల్లా సబ్బవరంలో మూతపడిన షాపులు

నిర్బంధం నడుమ బంద్

- తెరుచుకోని విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు
- విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఎక్కడికక్కడ టిడిపి నేతల అరెస్టు
- అయినప్పటికీ కొనసాగిన ఆందోళనలు, నిరసన ర్యాలీలు
- చంద్రబాబుకు ప్రాణహాని ఉంది : గవర్నర్ ఎదుట అచ్చెన్నాయుడు, గంటా

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, విశాఖ కలెక్టరేట్, అనకాపల్లి విలేకరులు

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసి రిమాండుకు తరలించిన నేపథ్యంలో సోమవారం టిడిపి చేపట్టిన బంద్ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో నిర్బంధం నడుమ సాగింది. తెల్లవారుజామునకే టిడిపి ముఖ్య నేతలందరినీ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. రోడెక్కి నిరసన తెలిపిన వారందరినీ అరెస్టులు చేశారు. అయినప్పటికీ ఎక్కడికక్కడ తెలుగు తమ్ముళ్లు బంద్ నిర్వహించారు. నిరసన ర్యాలీలు చేపట్టారు. విద్యాసంస్థలు, బ్యాంకులు, ఎల్ఐసి, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, సినిమా థియేటర్లు మూతపడ్డాయి. చిరు వ్యాపారులు ఉదయం పూట బంద్‌కు సహకరించారు. బంద్‌కు పలుచోట్ల జనసేన, సిపిఐ మద్దతు తెలిపాయి. ఇదిలా ఉండగా పోలీసులను పెట్టి ప్రభుత్వం ఆర్‌టిసి బస్సులను నడిపింది. చాలా వరకూ అవి ఖాళీగానే నడిచాయి.

టిడిపి విశాఖ జిల్లా కార్యాలయానికి ఎదురుగా ఉన్న మార్గంలో సిఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు పలువురిని అరెస్టు చేశారు. గాజువాకలో పోలీసులకూ, టిడిపి కార్యకర్తలకూ మధ్య తోపులాట చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే

మిగతా 2లో..

అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం

చంద్రబాబు రిమాండ్‌కు వ్యతిరేకంగా సోమవారం టిడిపి తలపెట్టిన రాష్ట్ర బంద్‌పై వైసిపి ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించడాన్ని సిపిఎం ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. టిడిపి నేతలను గృహనిర్బంధంలో ఉంచడం, అరెస్టులు చేయడం దారుణమని పేర్కొన్నారు. నిరసన ప్రజాస్వామిక హక్కు అని గుర్తుచేశారు. శాంతియుత నిరసనలపై నిర్బంధం ప్రయోగించడం అమానుషమైన చర్యని తెలిపారు. అరెస్టు చేసిన వారందరినీ భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు చేస్తున్న ఉద్యమాలపై ప్రభుత్వం నిర్బంధాన్ని వీడకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

కేంద్ర హోం శాఖ సహాయమంత్రి అజయ్‌కుమార్ మిశ్రాకు జ్ఞాపికను అందిస్తున్న ప్రతినిధి

ఘనంగా జైళ్లశాఖ జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో/ ఆరిలోవ

దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖ ఉన్నతాధికారుల జాతీయ సదస్సు సోమవారం ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజులు జరిగే ఈ జాతీయ సదస్సుకు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహాయమంత్రి అజయ్‌కుమార్ మిశ్రా ఈ సమావేశాన్ని ప్రారంభించారు. రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత హాజరయ్యారు.

తొలిరోజు సదస్సులో ...

'డి ఎడిక్షన్ ఆఫ్ ప్రిజనర్స్ అంశంపై మధ్యప్రదేశ్‌కు చెందిన రాజేష్ చావ్లా (డిజి) చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. మోడరేటర్ కమ్ స్పీకర్‌గా రాధికా చక్రవర్తి (జాయింట్ సెక్రటరీ (ఎస్‌డి), కేంద్ర సాంఘిక, న్యాయ, సాధికారిక కమిటీ నుంచి హాజరై ప్రసంగించారు. తర్వాత సెషన్ 'స్టేటస్ ఆఫ్ మెంటల్ హల్త్ ఇన్ ప్రిజన్స్ ఇన్ ఇండియా అంశంపై తమిళనాడు చీఫ్ సెక్రటరీ (డిజి ప్రిజన్స్) అమరేష్ పూజారి చైర్‌పర్సన్‌గా వ్యవహరించగా మోడరేటర్‌గా పంజాబ్‌కు చెందిన ఎడిజి అరుణ్ పాల్ సింగ్ వ్యవహరించారు. మధ్యాహ్నం జరిగిన సెషన్‌లో తమిళనాడు, అసోం, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, అండమాన్ అండ్ నికోబార్ దీవుల నుంచి జైళ్ల అధికారులు ప్రసంగించారు. తర్వాత జరిగిన సెషన్స్ 'పేద ఖైదీలకు ఎలాంటి జరిమానాలు లేకుండా చేయడం' అనే అంశంపై మధ్యప్రదేశ్, బీహార్, జమ్మూ అండ్ కాశ్మీర్, మేఘాలయ, తెలంగాణ, ఢిల్లీ రాష్ట్రాలు, జైళ్లలో సెక్యూరిటీ అనే సెషన్స్‌పై ఉత్తరప్రదేశ్, ఛత్తీష్‌ఘర్, జార్ఖండ్, మిజోరాం, త్రిపుర, లడక్ నుంచి, ఖైదీల్లో షార్ట్ ఫిలిమ్స్ ద్వారా అవగాహన పెంచే సెషన్‌లో గుజరాత్, గోవా, కర్నాటక, నాగాలాండ్, ఉత్తరాఖండ్, పాండిచేరి, ఆంధ్రప్రదేశ్ నుంచి జైళ్ల అధికారులు పాల్గొన్నారు. మోడల్ జైళ్ళ, పరిపాలన సవరించుకోవడం అనే సెషన్‌పై సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి 4.15గంటల వరకూ రాజస్థాన్, హర్యానా, కేరళ, ఒడిశా, వెస్ట్ బెంగాల్, వెల్లూరు నుంచి పాల్గొన్నారు. ఆ తర్వాత

మిగతా 2లో..

16 నుంచి నీటి సరఫరా బంద్ : పి.వెంకటరెడ్డి

వార్త 2లో..

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో విచారణకు సిద్ధమా? : అమర్‌నాథ్

వార్త 3లో..

పరిహారం ఇవ్వకుండా పనులు చేస్తే ఊరుకోం

వార్త 4లో..

ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను సత్కరిస్తున్న ఎయు తెలుగు విభాగం ఆచార్యులు

మౌలిక విలువలతో కూడినదే సాహిత్యం

ఎయు తెలుగు విభాగం సన్మానంలో కొలకలూరి

వార్త 2వ పేజీలో....

స్వల్పకాలిక పంటలకు విత్తన ప్రతిపాదన

- 2,620 ఎకరాలకు 375 క్వింటాళ్లు
- 9 మండలాల్లో వర్షపాతం లోటు
- పాయకరావుపేట, నర్సీపట్నం డివిజన్‌లో తక్కువ పంట నమోదు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని వానలు సరిగాలేక వరి దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు వ్యవసాయశాఖ కంటింజెన్సీ ప్లాన్ తయారుచేసింది. 2,620 ఎకరాల్లో 375 క్వింటాళ్ల విత్తనాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. స్వల్పకాలిక వరి విత్తనాలతో పాటు పెసర, మినుము, కందులు, కొర్ర విత్తనాలకు ప్రణాళిక సిద్ధంచేసింది. పాయకరావుపేట, యలమంచిలి డివిజన్‌లో వరి సాగు నమోదు తక్కువగావుంది. ఈ ప్రాంతంలో స్వల్పకాలిక పంటల సాగుకు వ్యవసాయశాఖ ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లాలో వరి సాగు విస్తీర్ణం 1.36 లక్షల ఎకరాలకు 82,372 ఎకరాల్లో (60 శాతం) సాగైంది. ఇతర మండలాల కంటే పాయకరావుపేట వ్యవసాయశాఖ డివిజన్‌లోని పాయకరావుపేట మండలంలో 7,920 ఎకరాలకు 1455 ఎకరాలు, నక్కపల్లిలో 5,125 ఎకరాలకు 995 ఎకరాలు, కోటవురట్లలో 4,095 ఎకరాలకు 1705 ఎకరాలు, యలమంచిలి డివిజన్‌లోని ఎస్‌రాయవరం మండలంలో 8,697 ఎకరాలకు 3,250 ఎకరాలు, రాంబిల్లిలో 6,815 ఎకరాలకు 2,525 ఎకరాలు, యలమంచిలిలో 5,510 ఎకరాలకు 2,505 ఎకరాల్లో వరి పంట నమోదైంది. నక్కపల్లి

అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో నీరు లేక ఎండిపోయిన పొలాలు

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

నిర్బంధం నడుమ బంద్

పల్లా శ్రీనివాసరావుతోపాటు 50 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టీల్‌ప్లాంట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎంవిపి కాలనీలోగల తన నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలిపారు. వుయ్ స్టాండ్ విత్ సిబిఎన్ పేరిట ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. పద్మనాభం, ఆనందపురం, భీమిలి, పెందుర్తి మండలాల్లోనూ బంద్ ప్రశాంతంగా సాగింది. అనకాపల్లి జిల్లాలో అన్ని మండలాల్లో ఆందోళనలు, నిరసన ర్యాలీలు జరిగాయి. టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. నర్సీపట్నంలోని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గవర్నర్‌ను కలిసి వినతి అందజేసిన టిడిపి నేతలు

సోమవారం ఉదయం మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తన గృహం నుంచి బయటకు రావాలనుకునే సరికి పోలీసులు చుట్టుముట్టేశారు. తర్వాత గవర్నర్‌ను కలిసేందుకు అనుమతి లభించడంతో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, విశాఖ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంఎల్‌సి వేపాడ చిరంజీవిరావుతో కలిసి ఆయన పోర్టు గెస్ట్‌హౌస్‌కు వెళ్లి గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు, బాబు అక్రమ అరెస్టు వంటి విషయాలపై వినతిపత్రం అందజేశారు. చంద్రబాబుకు జైల్లో ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తపరిచారు.

ఘనంగా జైళ్ల శాఖ జాతీయ సదస్సు ప్రారంభం

సాయంత్రం 5.45 గంటల వరకూ జరిగిన 'టెక్నాలజీ-అడ్మినిస్ట్రేషన్' సెషన్‌లో గుజరాత్ రాష్ట్ర జైళ్ల ఎడిజి కెఎల్ఎన్‌రావు చైర్మన్‌గా వ్యవహరించారు. మోడరేటర్‌గా కేరళ జైళ్ల ఎడిజి బలరామ్ కుమార్ ఉపాధ్యాయ ప్రసంగించారు.

ఆకట్టుకున్న ఖైదీల ఉత్పత్తులు

జైళ్ల శాఖ ఉన్నతాధికారుల జాతీయ సదస్సు సందర్భంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జైళ్లలో ఉన్న ఖైదీలు స్వయంగా తయారు చేసిన పలు ఉత్పత్తులను విశాఖలోని రుషికొండ సాయిప్రియా రెస్టారెంట్ ప్రాంగణంలో సోమవారం ప్రదర్శించారు. బెడ్ షీట్లు, కీ చైన్‌లు, గృహోపకరణాలు, నవార్‌తో అల్లిన కుర్చీలను, మెడికల్ డైట్ స్లిప్‌లు, కలర్ క్లాత్ బ్యాగ్‌లు, పలు రకాల టవల్స్, డోర్ మేట్‌లు, బిస్కెట్స్, కేకులు, ఇలా 100 రకాలకు పైగా ఉత్పత్తులను ప్రదర్శించారు. వైజాగ్ సెంట్రల్ జైలు (ఆడవివరం) వద్ద సుధార్ స్టాల్‌లో కూడా స్థానిక సెంట్రల్ జైలు ఖైదీలు తయారుచేసిన వస్తువులు ఏడాది పొడవునా లభ్యమవుతాయని జైలు అధికారులు వెల్లడించారు. వారికి ఆదాయం సమకూర్చడంలో వారి టాలెంట్స్‌ను గుర్తించి ఆయా పనులను అప్పగించడం జరుగుతుందని సంబంధిత స్టాల్స్ వద్ద ఉన్న సిబ్బంది వెల్లడించారు.

స్వల్పకాలిక పంటలకు విత్తన ప్రతిపాదన

మండలంలో 30 శాతం ఆకులు ఎండిపోయాయి.

ఇతర మండలాల్లో ఇటీవల కురిసిన వానలకు ఆకులు నిలదొక్కుకున్నట్లు కన్పించినా, సాగుకు పనికిరాదని రైతులు చెబుతున్నారు. ఆకు ఉడికినా పెట్టిన పెట్టుబడులకు కూడా దిగుబడులు రావని అంటున్నారు. వ్యవసాయశాఖ చేసిన ప్రతిపాదిత విత్తన పరిమాణం పెంచాల్సివుంది. ఈ ఖరీఫ్‌లో వరిసాగు గడువు ముగిసేసరికి కూడా జిల్లాలో వర్షపాతం లోటు కొనసాగుతోంది. జిల్లా సగటు కంటే -12.4 శాతం వర్షపాతం లోటువుంది. జూన్ ఒకటి నుంచి సెప్టెంబరు 10 వరకు 547. 2 మిల్లీమీటర్లకు 479.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 9 మండలాల్లో వర్షపాతం లోటు కొనసాగుతోంది. రాంబిల్లి, పాయకరావుపేట, నక్కపల్లి, యలమంచిలి, అచ్యుతాపురం, మునగపాక, మాకవరపాలెం, అనకాపల్లి, కె.కోటపాడు మండలాల్లో వర్షపాతం లోటు -22 నుంచి -37 మధ్య ఉంది.

పాయకరావుపేట మండలంలో 675 ఎకరాలకు ఎంటియు 1121/1156, నెల్లూరు 34449 వరి రకం విత్తనాలు 135 క్వింటాళ్లు, నక్కపల్లిలో 362 ఎకరాలకు నెల్లూరు 34449 రకం వరి విత్తనాలు 72.5 క్వింటాళ్లు, కోటవురట్లలో 295 ఎకరాలకు ఎంటియు 1121 వరి విత్తనాలు 59 క్వింటాళ్లు, ఎస్.రాయవరంలో 275 ఎకరాలకు ఎంటియు 1121, నెల్లూరు 34449 విత్తనాలు 55 క్వింటాళ్లు, అచ్యుతాపురంలో 200 ఎకరాలకు పది క్వింటాళ్ల మినుములు, ఆరు క్వింటాళ్ల పెసలు, యలమంచిలిలో 250 ఎకరాలకు 14 క్వింటాళ్ల మినుములు, ఆరు క్వింటాళ్ల పెసలు, అనకాపల్లిలో 157 ఎకరాలకు 12.6 క్వింటాళ్ల మినుములు, కశింకోటలో 5 ఎకరాలకు పది కేజీల కొర్రలు, సబ్బవరం మండలంలో 87 ఎకరాలకు నాలుగు క్వింటాళ్ల మినుములు, 75 కేజీల కందుల వంటి స్వల్పకాలిక పంటలకు వ్యవసాయశాఖాధికారులు విత్తన ప్రతిపాదన చేశారు.

జిల్లాలో డివిజన్ల వారీగా వరి విస్తీర్ణం, సాగు(ఎకరాల్లో)

డివిజన్	విస్తీర్ణం	నమోదు	శాతం
చోడవరం	32,430	27,807	86
పాయకరావుపేట	35,637	19,792	56
నర్సీపట్నం	28,972	18,247	63
యలమంచిలి	22,927	9275	40
అనకాపల్లి	16,492	7,250	44

మౌలిక విలువలతో కూడినదే సాహిత్యం

ఎయు తెలుగు విభాగ సన్మానంలో కొలకలూరి ఇనాక్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మౌలిక విలువలతో కూడిన సాహిత్యం పదికాలాలపాటు నిలుస్తుందని ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్ స్నాతకోత్సవంలో ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న తెలుగు విభాగ పూర్వ విద్యార్థి ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు తెలుగు విభాగ సమావేశ మందిరంలో అభినందన సభ ఏర్పాటుచేశారు. తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన ఇనాక్‌ను తెలుగు ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు సత్కరించారు. అనంతరం కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ, తెలుగు శాఖలో అద్భుత పాండిత్యంగల మేధావుల సాంగత్యంలో తాను సాహిత్య రచనలో రాటుదేలానన్నారు. కన్నీళ్ళమయమైన సమాజపోకడను నిశితంగా పరిశీలించి ఎత్తుపల్లాలను బేరీజు వేసి సాహిత్యం ద్వారా సమాజానికి అందించానని చెప్పారు. తాను ఇప్పటి వరకు 104 గ్రంథాలు రచించానని, వాటిలో మౌలిక అంశాలు సార్వకాలీక సార్వజనీనమై నిలిచాయని చెప్పారు. సాహిత్యానికి సమాజానికి విడదీయరాని అవినాభావ సంబంధం ఉందన్నారు. సాహిత్యం ద్వారా సమాజాన్ని మార్చే శక్తి ఉందని తెలిపారు. సామాజిక చైతన్యానికి పునాది సాహిత్యమేనని సమాజంలోని ఆచార సంప్రదాయాలలో మంచి చెడును తెలియజేయాల్సిన బాధ్యత కవులు, రచయితలపై ఉందన్నారు. మనిషిని జానిసతనం వైపు కాక చైతన్యపూరిత భావజాలంపై నడపాల్సిన గురుతర బాధ్యత సాహిత్యకారులపై ఉందన్నారు. తనకు ఎన్ని అవార్డులు వచ్చినా మాతృసంస్థ అయిన ఆంధ్ర విశ్వకళాపరిషత్ నుంచి గౌరవ డిలిట్ డాక్టరేట్ అందుకోవటం ఒక మధురానుభూతి కలిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డాక్టర్ అయ్యగారి సీతారత్నం, డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్నశేఖర్, డాక్టర్ పెండ్యాల లావణ్య, డాక్టర్ ఆతుకూరి వెంకటేశ్వర్లు(యోగి), ఆచార్య గంగిశెట్టి పద్దయ్య, ఆచార్య ఉయ్యూరి భాస్కరరావు, డాక్టర్ ఎస్.పుల్లారావు, ఎస్.అంబేద్కర్‌రాజు, డాక్టర్ ఎల్.గిరీష్‌కుమార్, పట్నాన ధర్మారావు, మొండి స్వామి, రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

16 నుంచి నీటి సరఫరా బంద్ : పి.వెంకటరెడ్డి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : నీటి సరఫరా, యుజిడి, పారిశుధ్యం, మలేరియా, వెటర్నరీ, పార్కులు, క్లాప్ కార్మికులకు సెమిస్కిల్డ్ వేతనం రూ.18,500 చెల్లించటానికి అధికార్లు అంగీకరించి మోసం చేశారని, అందుకే ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మెకు సమాయత్తం అవుతున్నామని, ఇందులో భాగంగా నీటి సరఫరాను బంద్ చేస్తామని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి తెలిపారు. ఈ నెల 16 నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మె ఏర్పాట్లలో భాగంగా, సోమవారం వేపగుంట రిజర్వాయర్ వద్ద నీటి సరఫరా, యుజిడి కార్మికుల సర్వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 15, 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు రూ.13 వేలు జీతంతో ఈ మహా నగరంలో ఎలా బతకాలో జివిఎంసి మేయర్, కమిషనర్, పాలక వర్గం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. జనవరి 9న నగరంలో చేపట్టిన నీటి బంద్ కార్యక్రమాన్ని 16 నుంచి పునరావృత్తం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నీటిసరఫరా బందుకు కార్మికులు ఏకగ్రీవంగా సిద్ధమని తెలిపారు. సమావేశంలో నీటి సరఫరా, యుజిడి విభాగాలకు చెందిన కార్మికులు కనకరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె సమాయాత్త సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

వైసిపి ఆరాచకాలపై గవర్నర్‌కు జనసేన ఫిర్యాదు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మూడు రోజులుగా రాష్ట్రంలోని పరిస్థితులు, విశాఖలో పర్యావరణ విఘాతాలు, ఎయులో దారుణాలు, ఎంపీ ఎంవివి చేసిన అరాచకాలపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. జనసేన నాయకులు సోమవారం ఉదయం సిరిపురంలోని పోర్టు చైర్మన్ గెస్ట్ హౌస్‌లో గవర్నర్‌ను కలిశారు. అనంతరం జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, రుషికొండ కొండను కొట్టేశారని, ఆంధ్రా యూనివర్సిటీలో అధికారులు పర్యావరణ ఉల్లంఘనలు నష్టం కలిగిస్తున్నాయని, అధికార వైసిపి నాయకులు జిల్లాలో వందలాది మంది భూస్వాములను, ఆస్తుల యజమానులను బెదిరించి అధికారం, బలప్రయోగం చేస్తూ వేలాది ఎకరాల భూమిని లాక్కుంటున్నారని ఆరోపించారు. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విశాఖలో పలు అక్రమాలకు తెర తీశారన్నారు. రుషికొండపై నిర్మాణాలకు ఎన్‌జిటి అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ పట్టించుకోకుండా విధ్వంసం సృష్టిస్తున్నారని, సుప్రీంకోర్టు ఆదేశాలు, తీర్పులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని పేర్కొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో 71.9 ఎకరాల విస్తీర్ణంలో చెట్లను నరికివేశారని తెలిపారు. చంద్రబాబు అరెస్టును 'రాజకీయ ప్రతీకార చర్య'గా అభివర్ణించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో పివిఎస్ఎన్.రాజు, పసుపులేటి ఉషాకిరణ్, ప్రశాంతి, శివదత్తా ఉన్నారు.

కెజిహెచ్‌లో పిల్లలకు ఉచితంగా గుండె పరీక్షలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : జిల్లా ఎర్లీ ఇంటర్వేషన్ సెంటర్, నేషనల్ హెల్త్ మిషన్, ఆర్‌బిఎస్‌కె, శ్రీపద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్ సంయుక్త నిర్వహణలో సోమవారం కెజిహెచ్‌లో ఉచిత పిడియాట్రిక్ కార్డియాలజీ క్యాంపు నిర్వహించారు. 0 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలకు గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు, 2- డిఇసిహెచ్ఓ స్కాన్ చేశారు. గుండెకు సంబంధించిన వ్యాధులో నిర్ధారించిన పిల్లలకు ఉచిత వైద్య చికిత్స, అవసరమైన వారికి తిరుపతిలో ఉచితంగా శస్త్ర చికిత్సలను, తిరుమల తిరుపతి దేవస్థానం, ప్రార్థన ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తామని శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ ఎన్.శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ హృదయచంద్ర (శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్) తెలిపారు. కమిషన్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్‌బిఎస్‌కె, డిఇఐసి ఆఫీసర్ డాక్టర్ ఎన్‌వి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే నా జీవితాశయం : అక్కరమాని

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడమే తన జీవితాశయమని తూర్పు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు అక్కరమాని విజయనిర్మల పేర్కొన్నారు. సోమవారం ఎంవిపి.కాలనీలోని కార్యాలయంలో ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు, పార్టీ కార్యకర్తలు మధ్య ఆమె కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చెయ్యడానికి తాను ఎప్పుడూ ముందుంటానన్నారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీచేశారు. 11వ వార్డుకు చెందిన పేద ముస్లిం యువకుడు మస్తాన్‌కు అక్కరమాని దంపతులు ఆటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1522/2021
Between :
BANK OF BARODA,
M.V.P. Colony Branch,
Visakhapatnam,
Rep. by its Branch Manager ...Plaintiff
And
Atta Kusuma & Another ...Defendants
SUMMONS
To,
D-1: Atta Kusuma, W/o. Jai Kishan, R/at Flat No.102, Sitarama Residency, Narasimha Nagar, Near Rythu Bazar, Akkayyapalem, Visakhapatnam-530016.
D-2: Villuri Rama Govind, S/o. Sanjeeva Rao, Working as Fireman, Naval Dockyard, Visakhapatnam. R/at D.No.275/H-6, NAD Colony, Visakhapatnam-26.
Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you for recovery of an amount of **Rs.5,72,442/-** and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **15-09-2022** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **15-09-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
D. ARUNA KUMARI, Advocate
CBM Compound, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P.40/2022 in O.S.824/2015
Between:
Gandreti Pavan Kumar ...D.Hr/Plaintiff
And:
Ganta Lakshmana Rao & another ...J.Drs/Defendants
NOTICE
To,
JDR-1: Ganta Lakshmana Rao, S/o. Ramulu, Hindu, aged 44 years, R/at. D.No.31-25-8/2, Mirapakayala Veedhi, Allipuram, Visakhapatnam.
JDR-2:Gonnabathula Ananda Rao, S/o. Narasimha Rao, Hindu, aged about 48 years, Employee in Visakhapatnam Port Trust, E.No.060757, Asst. Supervisor, Cargo Handling Division, T.M. Department, R/at. D.No.1/52/1, Sector-1, Plot No.41, MVP Colony, Visakhapatnam.
Please take sale notice that the above named D.Hr/plaintiff filed has instituted the above E.P. under Order 21 Rule 22, 37 CPC against you for recovery of amount of **Rs.4,39,690/-** and the same is stands posted to **06-10-2023** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence exparte as per law.
(By Order of the Hon'ble Court)
B.K.NAIDU, Advocate
Visakhapatnam,

IN THE HON'BLE COURT OF THE V ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P.244/2021 in O.S.419/2005
Between:
Datla Annapurna ...D.Hr/Plaintiff
And:
Sri Kovvuri Srinivasa Reddy ...J.Dr/Defendant
NOTICE
To, **Judgment Debtor:**
Sri Kovvuri Srinivasa Reddy,
S/o. K. Gangi Reddy, R/at Gayatri Finance, Dwarakanagar, Visakhapatnam
Present at Gangireddy Shipping, Kailasametta, Waltair Uplands, Visakhapatnam.
Please take notice that the above E.P. filed by the D.Hr against the J.Dr under Order 21 rule 32 and the matter stands posted to **06-10-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **06-10-2023** at **10:30 A.M** to answer the same failing which the matter will be decided in your absence and disposed of exparte.
(By Order of the Hon'ble Court)
K. PRABHAVATHI,
Advocate
G-6, A-Block, Ramalakshmi Estates, Visakhapatnam-17.

ఆహా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి- సీతమ్మధార : గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వివిధ పనులపై వచ్చే పేదల ఆకలిని తీర్చేందుకు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌ను విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు సోమవారం ప్రారంభించారు.జివిఎంసి 53వ వార్డు జాతీయరహదారిపై ఆర్అండ్‌బి జంక్షన్ బస్‌స్టాప్, శ్రీరామ్‌నగర్ కాలనీ వద్ద దీన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, పల్లెల నుంచి వచ్చే పేదల కోసం మెప్మా ఆధ్వర్యంలో తక్కువ ధరకే భోజనం అందించేందుకు ప్రభుత్వం ఆహా క్యాంటీన్ ప్రారంభించిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆహాక్యాంటీన్ ద్వారా మినీ మీల్స్ రూపంలో కరేపాకు, సాంబారు, లెమన్, ఆవకాయ రైస్, పెరుగు అన్నంతో కూడిన శాకాహార భోజనాన్ని తక్కువ ధరకే అందిస్తున్నారన్నారు.కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, పిఒ శ్రీలక్ష్మీ, ఎపిడి పద్మావతి, టిపిఆర్ఒ శైలజ,పైడి శ్రీను, షేక్‌బాబ్జి, సదరం జ్ఞానేశ్, పైడి ప్రతాప్, నబి, సుజాత, భాను, సంపత్, అలీ, వల్లి, ఆర్‌పిలు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యం

-10వ వార్డు వైసిపి నేతలతో ఎంవివి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : రానున్న ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని విశాఖ ఎంపి, తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం లాసన్స్ బే కాలనీ క్యాంపు కార్యాలయంలో 10వ వార్డు వైసిపి ముఖ్యనేతలతో వార్డు అధ్యక్షుడు జగ్గుపిల్లి అప్పలరాజు అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు.

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటికే 10వ వార్డులో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మహిళ జిల్లా అధ్యక్షురాలు అడ్డాల కృపాజ్యోతి, ఎపిఐఐసి డైరెక్టర్ మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన 19వ వార్డు పెదజాలారి పేట బాపూజీనగర్‌కు చెందిన చింతపల్లి నీలారావు కుటుంబాన్ని ఎంపి పరామర్శించి, కొంత నగదు సాయం అందజేశారు. 19వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్, వార్డు అధ్యక్షుడు వాడామోదుల గణేష్ పాల్గొన్నారు.

రామ్‌నగర్‌లో గడపగడపకు...

28వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి పల్లా దుర్గారావు ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ ఎంవివి పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

స్పందనకు 4 అర్జీలు

ప్రజాశక్తి- భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో నాలుగు అర్జీలు వచ్చాయి. జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ విభాగానికి సంబంధించి చెరొకటి,ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రెండు అర్జీలు వచ్చినట్లు జెడ్‌సి రాము తెలిపారు.

జగన్ బారి నుంచి ఎపిని రక్షించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బారి నుంచి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాలని ప్రధాని మోడీకి తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి, ఆయన ప్రతిష్టకు, రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలిగించేలా జగన్మోహన్‌రెడ్డి వ్యవహరించారని విమర్శించారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి జగన్మోహన్‌రెడ్డి అనైతిక రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న పరిణామాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు.

అటవీ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

- సిసిఎఫ్ శ్రీకంఠనాథ రెడ్డి

అటవీ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్న శ్రీకంఠనాథరెడ్డి

ప్రజాశక్తి - ఆరిలోవ :అటవీశాఖ అధికారులు, సిబ్బంధి అంకితభావంతో పనిచేయాలని విశాఖ సర్కిల్ సిసిఎఫ్ శ్రీకంఠనాథ రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరాగాంధీ జులాజికల్ పార్కులో అటవీశాఖ, ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా విధి నిర్వహణలో అసువులు బాసిన అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి ఘననివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడంలో పర్యావరణ వ్యవస్థల పాత్ర ప్రాముఖ్యతనుకొనియాడారు. జంతువుల పట్ల భక్తిభావంతో, సేవాదృక్పదంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సహచర జీవరాశులు లేకపోతే మనిషి మనుగడ లేదన్న నిజాన్ని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి అనంత శంకర్, జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా, అసిస్టెంట్ క్యూరేటర్స్ గోపి, గోపాలనాయుడు, సెక్షన్ అధికారులు భారతి, రేజేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ మర్రిపాలెం శాఖ ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : నగరంలోని మర్రిపాలెంలో ఇండియన్ బ్యాంక్ 50వ నూతనశాఖను విజయనగరం మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు, బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజర్, గణేశరామన్, సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ, ఇండియన్ బ్యాంక్‌తో తమకున్న అనుబంధాన్ని వివరించారు. ఇండియన్ బ్యాంక్ అందిస్తున్న సేవలపై తమ అనుభవాలను వ్యక్తం చేశారు. అనంతరం ఫీల్డ్ జనరల్ మేనేజర్ గణేశరామన్ మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.11 లక్షల కోట్లు దాటిందన్నారు. బ్యాంకింగ్ సేవలకు సంబంధించి అన్ని పేరామీటర్లలో ఎపిజిఎంఒ హైదరాబాద్ ఒకటో స్థానంలో నిలిచిందన్నారు. జోనల్ మేనేజర్ వెంకట రమణారావు మాట్లాడుతూ విశాఖపట్నం జోన్ పరిధిలో ఇండియన్ బ్యాంక్ సేవలను వివరించారు. జోన్ పరిధిలో బ్యాంకు లావాదేవీలు రూ.9600 కోట్లు దాటినట్లు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇండియన్ బ్యాంక్ విశాఖపట్నం జోన్ ఎంఎస్ఎంఇ లకు రూ.50 కోట్లు, వ్యవసాయ, బంగారు రుణాలకు రూ.82కోట్లు పైబడి లావాదేవీలు నిర్వహించిందన్నారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న వారందరికీ మర్రిపాలెం శాఖ బ్రాంచి మేనేజర్ ఎ.కృష్ణచైతన్య ధన్యవాదాలు తెలిపారు. నగరంలోనిపలు బ్యాంక్ శాఖల మేనేజర్లు, సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు,ఖాతాదారులు హాజరయ్యారు.

ప్రారంభిస్తున్న మిమ్స్ చైర్మన్ అల్లూరి, ఫీల్డ్ జనరల్ మేనేజర్

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో విచారణకు సిద్ధమా?

చంద్రబాబుకు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సవాల్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆదాయానికి మించిన ఆస్తులు కేసులో విచారణను ఎదుర్కొనేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నాడా? అని రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. సోమవారం సర్క్యూట్ హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ, 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా, అంతకు ముందు మంత్రిగా పనిచేసిన సమయంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన చంద్రబాబు చివరికి నాయుడు చట్టానికి దొరికిపోయాడన్నారు. ఏం చేసినా చెల్లుబాటవుతుందని అనేక నేరాలకు పాల్పడి అడ్డంగా దొరికిపోయారన్నారు. అవినీతికి పాల్పడి ఎపిలో జైలుకెళ్లిన ఏకైక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

2014-19 వరకు ఏలేరు, భారత్ ఐజిఎం, స్టాంపులు ఇలా అనేక కుంభకోణాలు, అక్రమాలకు పాల్పడిన చంద్రబాబు, తర్వాత అమరావతి పేరిట భూకుంభకోణాలకు తెరతీసాడని, పట్టిసీమ, పోలవరం, ఫైబర్‌నెట్, స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లకు పాల్పడ్డారన్నారు. ప్రస్తుత స్కాంలో రూ. 371 కోట్లను షెల్ కంపెనీలకు తరలించారన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ సోమవారం బంద్ విజయవంతంగా జరిగిందని లోకేష్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బంద్‌కు చంద్రబాబు తోడు దొంగలు తప్ప, వేరేవరూ సంఘీభావం తెలపలేదన్నారు.

బహుళ పంటల సాగుతో అధికాదాయం

ప్రజాశక్తి -ఆనందపురం: ప్రకృతి వ్యవసాయ విధానంలో ఒకేసారి, ఒకే స్థలంలో విభిన్న పంటలను పండించడం ద్వారా అధిక దిగుబడులతో పాటు లాభాలను పొందవచ్చునిప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు రీజనల్ అధికారి హేమసుందర్ అన్నారు. సోమవారం తర్లుఆవడ పంచాయతీ, టి.నగరపాలెంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో ఎటిఎం(ఎనీ టైం మనీ) మోడల్‌లో బహుళ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టి నగరపాలెంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండిస్తున్న పైర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా 20 సెంట్ల స్థలంలో నాలుగు అడుగుల బెడ్స్ తయారు చేసి, ఘన జీవామృతం వేసి బీట్‌రూట్, క్యారెట్, ముల్లంగి, మొక్కజొన్న, బెండ, చిక్కుడు, వంగ, టమాటో, మిరప, ఆకు కూరలు తదితర పంటల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి, ఆ భూమిలో వేయించారు. ఈ విధానంలో కూరగాయలు, ఇతర పంటల సాగు వల్ల ఒకేసారి వివిధ పంటల ఫలసాయం రావడం ద్వారా అధికాదాయం పొందవచ్చన్నారు. అంతేకాక ప్రకృతి వ్యవసాయ విధానంలో రసాయనాల రహిత ఆరోగ్యకరమైన పంటలను పండించుకుని లబ్ధిపొందవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహనరావు, మెంటార్స్, రైతులు, వ్యవసాయశాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంలో ఆవు దుర్మరణం

ప్రజాశక్తి- సీతమ్మధార : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణలో విదయ్యుత్ షాక్‌తో ఆవు దుర్మరణం పాలైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. కార్యాలయం ఆవరణలో సంచరిస్తున్న ఆవు, అక్కడ ఉన్న విద్యుత్ స్తంభం వైపు వెళ్లగా, వైర్లను తాకడంతో విద్యుదాఘాతానికి గురై అందరూ చూస్తుండగానే మృత్యువాత పడింది. సంఘటనతో వైద్యఆరోగ్య శాఖ కార్యాలయ ఉద్యోగులు ఒక్కసారిగా షాకయ్యారు. ఆవు వెళ్లిన వైపు మనుష్యులెవరైనా వెళితే పరిస్థితి ఏంటని భయాందోళనకు గురయ్యారు. కళ్లముందే మూగజీవి మృతి చెందడంతో ఎంతో ఆవేదనకు గురయ్యారు.

మృతి చెందిన ఆవు

చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

ప్రజాశక్తి-పెందుర్తి : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్ట్ చేసే విధానం పూర్తిగా అప్రజాస్వామికమని బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బోను కృష్ణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ, చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ శిక్షించాల్సిందేనని, విపక్షనేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విషయంలో సిఐడి అధికారులు వ్యవహరించిన తీరు ఎంతమాత్రం సహేతుకం కాదన్నారు. నాలుగున్నరేళ్లుగా అరాచకాలతోనే వైసిపి పాలన సాగిస్తోందన్నారు. ప్రజలు అధికారమిచ్చింది అభివృద్ధి చేయడానికే తప్ప, కక్ష సాధింపులకు కాదన్న విషయం గుర్తెరగాలని హితవు పలికారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బంగారి రమణ, మండల అధ్యక్షులు కాకర ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల నిధులు కాజేసిన చంద్రబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో నిరుద్యోగుల నిధులను చంద్రబాబు కాజేశారని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆరోపించారు. ఆశీలుమెట్ట, అశోక్‌నగర్‌లోని కార్యాలయంలో సోమవారం మీడియాతో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీతో కలిసి మాట్లాడారు. చట్టం తన పని తాను చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం చట్ట ప్రకారం నడుచుకుంటుందని తెలిపారు. ఈ స్కామ్ అతి పెద్ద నేరమన్నారు. అచ్చెన్నాయుడు కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.

విద్యార్థులకు ఉపయుక్తంగా పుస్తక రచనలు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎయు విసి ప్రసాదరెడ్డి

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : విద్యార్థులకు ఉపయుక్తంగా పుస్తక రచన జరపాలని ఎయు విసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్‌రాజు రచించిన 'ఫిలసాఫికల్ పర్‌స్పెక్టివ్స్ ఆన్ టీచర్ ఎడ్యుకేషన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత షారోన్ రాజును అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌తరం ఉపాధ్యాయులుగా నిలిచే వారికి ఉపయుక్తంగా పుస్తక రచన చేయడం అభినందనీయమన్నారు. దేశంలో ఉపాధ్యాయ వృత్తి, విస్తృతి, 21వ శతాబ్దంలో ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆవశ్యకత, డిజిటల్ కాలంలో బోధన, ఎన్‌సిటిఇ విధానాలు, విలువలతో కూడిన విద్యావ్యవస్థ, విద్యలో ఐసిటి వినియోగం తదితర అంశాలను పుస్తకంలో రచయిత విపులంగా వివరించారన్నారు.

పరిహారం ఇవ్వకుండా పనులు చేస్తే ఊరుకోం

- తునివలసలో ల్యాండ్ పూలింగ్ నిర్వాసితుల నిరసన
- సేకరించిన భూమిలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు నిలుపుదల
- సిపిఎం ఆధ్వర్యాన ధర్నా, వంటావార్పు ఆందోళన

ప్రజాశక్తి -పద్మనాభం : ల్యాండ్ పూలింగ్‌లో తమ వద్ద నుంచి తీసుకున్న భూములకు పూర్తి పరిహారంతోపాటు నిబంధనల ప్రకారం స్థలాలను కేటాయించాలని మండలంలోని తునివలసలో సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన చేపట్టారు. సోమవారం జగనన్న ఇళ్లస్థలాలకు ఇచ్చిన భూముల్లోనే జరుగుతున్న నిర్మాణాలను నిలుపుదల చేయడంతోపాటు అక్కడే ధర్నా, వంటావార్పు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నేత ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి మాట్లాడుతూ, రైతుల జీవనాధారమైన తోటలున్న భూములను జగనన్న కాలనీలు, ఇళ్లస్థలాల కోసం ల్యాండ్ పూలింగ్ కింద తీసుకున్న ప్రభుత్వం, వారికి ఇవ్వాల్సిన పరిహారం, స్థలాలను ఇవ్వకుండా 60 మంది రైతుల నుంచి తీసుకున్న భూములు సర్వేనంబర్ 173, 164/1లోని 70 ఎకరాల్లో జోరుగా ఇళ్ల నిర్మాణం చేపట్టడం దుర్మార్గమన్నారు. రైతులకు నష్టపరిహారం కింద ఎందుకు పనికిరాని స్థలాలను కేటాయించిన అధికారులు, వారికిచ్చిన ఎల్‌పిసిలకు భూములను చూపించడం లేదన్నారు. రైతులకు ఇవ్వాల్సిన పరిహారం చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించడం లేదన్నారు. దీనికి నిరసనగా రైతులిచ్చిన భూముల్లో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను నిలుపుదల చేశామన్నారు. రైతులకు ఇవ్వాల్సిన పరిహారం చెల్లించకుండా, వారికి కేటాయించిన స్థలాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా సహించేది లేదన్నారు. అలాగే రైతులకు పరిహారం చెల్లించలేని పరిస్థితుల్లో వారి నుంచి తీసుకున్న భూములను వాపసు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు సూర్యదేవుడు, అప్పలనాయుడు, సన్యాసిరావు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ల్యాండ్‌పూలింగ్ నిర్వాసితులు

జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో జ్ఞానేశ్వరరావు ప్రతిభ

బయతిల్, త్రయతిల్ విభాగాల్లోనూ ప్రథమస్థానం

స్విమ్మింగ్‌లో ప్రతిభ కనబరిచిన జ్ఞానేశ్వరరావు, తదితరులు

ప్రజాశక్తి -ఆనందపురం: జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో మండలంలోని కనమాం పంచాయితీ ఎర్రవానిపాలెం గ్రామానికి చెందిన విద్యార్థి అరిగి జ్ఞానేశ్వరరావు ప్రతిభ చూపాడు. ఈ నెల 8, 9,10 తేదీల్లో మహారాష్ట్ర, పూణేలో బాలెవాడి స్టేడియంలో జరిగిన 12వ జాతీయస్థాయి బయతిల్ (రన్నింగ్,స్విమ్మింగ్), త్రయతిల్ (రన్నింగ్,షూటింగ్, స్విమ్మింగ్) పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి అండర్-9 కేటగిరిలో పోటీపడిమంచి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచాడు. పాల్గొన్న రెండు ఈవెంట్లలోనూ విజేతగా నిలిచాడు. నాలుగో తరగతి చదువుతున్న జ్ఞానేశ్వర్‌కు చిన్నతనం నుంచే ఆటపాటలపై మక్కువ ఉండడంతో అతని. తల్లిదండ్రులు అరిగి సంతోష్ ప్రశాంతి, సంతోష్ తమ బిడ్డకు చదువుతోపాటు పాటు స్విమ్మింగ్ నేర్పించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కాకుండా జాతీయ స్థాయిలోనే రాణించేటట్లుగా తీర్చిదిద్దారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన జ్ఞానేశ్వరరావును పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు వైసిపి నేత పినిశెట్టి సింహాచలం నాయుడు, గ్రామ పెద్దలు అభినందించారు

జివిఎంసి ఐదో జోన్ ఎసిపిగా రామకృష్ణ

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి ఐదో జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా ఉప్పాడ రామకృష్ణ సోమవారం ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు విజయనగరం జిల్లా సాలూరులో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై విశాఖకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తనవంతు పూర్తి సహకారాన్ని అందిస్తానన్నారు. జివిఎంసిలోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులతో సమన్వయ పరుచుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా టౌన్‌ప్లానింగ్‌సిబ్బంది ఆయనను స్వాగతించి, అభినందించారు.

ఎసిపి రామకృష్ణ

'శ్రీకనకమహాలక్ష్మి' హుండీ లెక్కింపు

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఆగస్టు 9 నుంచి సెప్టెంబర్ 11 వరకు హుండీ ద్వారా వచ్చిన కానుకలను సోమవారం లెక్కించారు. నగదు రూ.24,63,152, బంగారం 63.45 గ్రాములు, వెండి 850.10 గ్రాములు, విదేశీ కరెన్సీ అమెరికన్ డాలర్లు 92, సింగపూర్ డాలర్లు 12, ఇంగ్లాండ్ ఫౌండ్స్ 230, ఒమెన్ రియాల్స్ 10 , యుఎఇ దిర్హమ్స్ 10 ఉన్నాయని ఉప కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కె.శిరీష తెలిపారు. ఈ లెక్కింపులో ధర్మకర్తల మండలి చైర్మన్ కె.సింహాచలం, ధర్మకర్తలు బొడిలపాటి సత్యరూపవాణి, బి.అనురాధ, ఎన్‌ఎస్-ఎస్.సుబ్రహ్మణ్యం, సహాయకార్యనిర్వహణాధికారి కె.రాజేంద్ర కుమార్, టి.రాజ్‌గోపాల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహాయ మేనేజర్ టి.ప్రశాంత్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి : యుటిఎఫ్

మాట్లాడుతున్న యుటిఎఫ్ నేత అంబేద్కర్

ప్రజాశక్తి- గాజువాక: బదిలీలు జరిగి మూడు నెలలు కావస్తున్నా నేటికీ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించక పోవడం బాధాకరమని యుటిఎఫ్ విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ అన్నారు. సోమవారం గాజువాక ఎంఇఒలు బి. విశ్వనాథం, వి సునీతలను యుటిఎఫ్ విశాఖపట్నం జిల్లా. గాజువాక మండల నాయకులు మర్యాదపూర్వకంగా సోమవారం కలిసిన సందర్భంలో ఉపాధ్యాయుల జీతాలు తదితర విషయాలపై మాట్లాడారు. అనంతరం యుటిఎఫ్ గాజువాక మండలశాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు ఆధ్వర్యంలో శ్రీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అంబేద్కర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా డిడిఒలు ఎటువంటి జీతం బిల్స్ పెట్టకుండానే పిఆర్‌సి 2022ను బలవంతంగా ఉద్యోగులు ఖాతాలో జీతాలు జమచేసిన అధికారులు, ఇప్పుడు మూడు నెలలు కావస్తున్నా జీతాలు చెల్లించక పోవడాన్ని ఏమనాలో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. సీనియర్ నాయకులు నెల్లి సుబ్బారావు, అప్పారావు, రిజ్వాన్, అబ్రహం లింకన్, అబ్దుల్ హక్, విజయలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

అంతర రాష్ట్ర త్రోబాల్ పోటీలకు ఎంపిక

ప్రతిభ కనబరిచిన బిపి.కల్లాలు త్రోబాల్ జట్టు

ప్రజాశక్తి -ఆనందపురం: ఈషా ఫౌండేషన్ నిర్వహించిన అంతర జిల్లాల మహిళల త్రోబాల్ పోటీల్లో విశాఖ జిల్లా జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. కోయంబత్తూరులో నిర్వహించనున్న అంతర రాష్ట్ర పోటీలకు ఎంపికైంది. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రన్నరప్‌గా నిలిచిన బిపి.కల్లాలు జట్టుకు ఐఎఎస్ అధికారి ఇషా చౌదరి బహుమతులను అందజేశారు. అంతరరాష్ట్ర పోటీలకు ఎంపికైన బిపి.కల్లాలు జట్టు సభ్యులకు పంచాయతీ పాలకమండలితోపాటు స్థానికులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

పెన్షనర్ల హక్కుల సాధనకు ఐక్యపోరాటం

20న సింధియా మెయిన్ గేట్ వద్ద మీటింగ్

ప్రజాశక్తి -ములగాడ: కనీస పెన్షన్‌తోపాటు ఇతర హక్కుల సాధనకు పెన్షనర్లంతా సమిష్టిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్ అన్నారు. ఎన్నికల సంవత్సరం కావడంతో పెన్షనర్ల డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందని, ఎఐసిసి పిలుపునిచ్చిన అన్ని ఆందోళనలు, కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈనెల 20న సింధియా మెయిన్ గేటు వద్ద నిర్వహించే గేట్ మీటింగ్‌ను జయప్రదం చేయాలని కోరారు. సోమవారం పెన్షనర్ల నెలవారీ సమావేశంలో భాగంగా మల్కాపురం సిఐటియు కార్యాలయంలో కె. నూకరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎం.నూకరాజు, హుస్సేన్ మాట్లాడుతూ గత నెల 15న జరిగిన నిరాహార దీక్ష, ధర్నాను జయప్రదం చేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. దీక్షలో కూర్చున్న 20 మందిలో సగం మంది షిప్‌యార్డ్ వారే కావడం, ధర్నాలో పాల్గొన్న 200 మందిలో నాలుగింట మూడొంతులు మంది షిప్‌యార్డు పెన్షనర్లే ఉండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు సంబంధించి పలు అంశాలను వారు వివరించారు. ఎన్స్ ర్ న్యాయ సలహాదారులు దాదా తుకారాం జాదో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాసిన లేఖ గురించి, కేంద్రమంత్రికి, సిపిటి సభ్యునికి, ఇపిఎఫ్‌కు స్టీల్‌ప్లాంట్ నుంచి అందజేసిన వినతిపత్రాలను గురించి వివరించారు.

మాట్లాడుతున్న హుస్సేన్

అల్పాహారం చట్నీలో పురుగులు

ఆగమ పాఠశాల హాస్టల్‌లో చట్నీలో కనిపిస్తున్న పురుగు

ప్రజాశక్తి -సింహాచలం: సింహాచల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆగమ పాఠశాల విద్యార్థులతోపాటు నాదస్వర విద్యార్థుల సంస్కృత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉదయం ఒదించే ఫలహారం చట్నీలో పురుగులు దర్శనమిచ్చాయి. దీంతో విద్యార్థులు ఫలహారాన్ని వదిలి, ఖాళీ కడుపులతో ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లగా, వంట సిబ్బంది కొరత కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని, ఇటువంటి ఘటనలు పునరావృతం

శ్రీనగర్ కార్పొరేషన్‌ను జివిఎంసి బృందం సందర్శన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: జివిఎంసి కార్పొరేటర్ల బృందం స్టడీ టూర్‌లో భాగంగా జమ్ము కశ్మీర్‌లోని శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఆధ్వర్యంలోని కార్పొరేటర్ల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనగర్ మేయర్ జునైద్ అజీమ్ మత్తు జివిఎంసి మేయర్ బృందానికి సంప్రదాయ పద్ధతిలో సాదర స్వాగతం పలికారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శ్రీనగర్ కార్పొరేషన్ చేపడుతున్న అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ మొదలైనవి అంశాలపై వివరించారు.

అనంతరం గ్రేటర్ విశాఖలో చేపడుతున్న ఇకో వైజాగ్ కార్యక్రమం, పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నియంత్రణ, ప్లాస్టిక్ నిర్మూలన, వీధిదీపాల నిర్వహణ, పార్కుల అభివృద్ధి, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఇతరత్రా అంశాలపై విశాఖ నగర మేయర్ హరి వెంకటకుమారి వివరించారు. జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఫ్లోర్‌లీడర్లు, డిపిఒ చక్రవర్తి, ఇతర అధికారులు, శ్రీనగర్ మున్సిపాలిటీ జాయింట్ కమిషనర్, స్మార్ట్‌సిటీ మేనేజర్, అధికారులు, పాల్గొన్నారు.

శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జివిఎంసి బృందం

ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన నివేదిక

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: దేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ జీవిత బీమా సంస్థలలో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, వినియోగదారుల అధ్యయనానికి 'ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ స్టడీ 3.0' ను సోమవారం సిరిపురంలోని ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయంలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి మహేష్‌కుమార్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారుల ఆర్థిక భద్రతకు, వారిలో ఉన్న అపోహలను తొలగించడానికి ఈ అధ్యయనం దోహదపడుతుందన్నారు. ఎస్‌బిఐ లైఫ్ నాలెడ్జ్ భాగస్వామి డెలాయిట్ సహకారంతో దీన్ని ప్రారంభించిందన్నారు. దేశంలో 41 నగరాల్లోని ఐదు వేలమంది స్పందనలను, ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్తు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్‌ను ఎంచుకునే ఆవశ్యకతను విశదీకరిస్తుందన్నారు.

అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

స్పందనలో కలెక్టర్‌కు రైతు సంఘం నేతల వినతి

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఎపి రైతు సంఘం నాయకులు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్‌శెట్టికి స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు విస్తీర్ణం 1.36 లక్షల ఎకరాలకు గాను 82వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయడం జరిగిందన్నారు. వర్షాలు కురవక పంట అధికభాగం ఎండిపోతున్నాయన్నారు. తాండవ, పెద్దేరు, కోనాం, రైవాడ వంటి జలాశయాల కింద 75వేల ఎకరాల వరి ఆయకట్టులో 32వేల ఎకరాల్లో వరి సాగైందని, జలాశయాల కింద సాగు పరిస్థితి ఇలావుందంటే, మిగిలిన ప్రాంతాల్లో సాగు పరిస్థితి ఎంత ఘోరంగా వుంటుందో అర్థమవుతోందన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు 9 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేయకపోవడంతో బోర్ల కింద వరి, ఇతర వ్యవసాయ పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో జూన్ ఒకటి నుంచి సెప్టెంబరు 10 వరకు సాధారణ వర్షపాతం 543.7 మిల్లీమీటర్లు నమోదుకావాల్సివుండగా, 472.9 మిల్లీమీటర్లు కురిసిందని, 24 మండలాల్లో 11 మండలాల్లో వర్షపాతం లోటువుందని పేర్కొన్నారు. జిల్లాలో లోటు వర్షపాతం, సాగు నమోదు, పంట నష్టం వంటి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి, రైతులకు పరిహారం అందజేయాలని, పంట రుణాలు రద్దు చేయాలని, స్వల్పకాలిక పంటలకు అవసరమైన విత్తనాలు ఉచితంగా రైతుకు సరఫరా చేయాలని, వ్యవసాయ బోర్లకు 9 గంటలు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. జలాశయాల పైభాగంలో మైనింగ్ తవ్వకాల అనుమతులు రద్దు చేయాలని, కౌలురైతులందరికీ సిసిఆర్సి కార్డులు మంజూరు చేసి కరువు పరిహారం వారికి చేరేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రి అప్పారావు, ఎం.అప్పలరాజు, కోశాధికారి గండి నాయనబాబు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎపి రైతు సంఘం నాయకులు

స్పందనకు 146 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 146 అర్జీలు వచ్చాయి. వీటిని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో 22 ఫిర్యాదులు

స్పందన ఫిర్యాదులను, సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా ఎస్పీ మురళీకృష్ణ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి అందిన 22 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, లక్ష్మణమూర్తి, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

'మార్క్ ఆంటోనీ' ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో ఎంవిఆర్

ప్రజాశక్తి-అనకాపల్లి

హైదరాబాదులో జరిగిన హీరో విశాల్ నటించిన మార్క్ ఆంటోనీ చిత్ర ప్రీ రిలీజ్ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశాల్ నిజ జీవితంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో మంది యువతకు స్ఫూర్తి దాయకమని, సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి ఆదర్శమని కొనియాడారు. ఈ మార్క్ ఆంటోనీ చిత్రంలో విశాల్ చాలా కొత్తగా కనిపిస్తున్నారని తెలిపారు. ఆయన నటించిన పందెం కోడి మొదలు మొన్న విడుదలైన లాఠీ చిత్రం వరకు ఎంతో వినోదం, సందేశాత్మక చిత్రాలు చేస్తూ తన నట విశ్వరూపాన్ని చూపించి అలరిస్తున్నారని పేర్కొన్నారు. విశాల్ వారి టీమ్ కి అభినందనలు తెలియజేశారు. చిత్ర దర్శక నిర్మాతలకు అభినందనలు తెలియజేస్తూ ఈ చిత్రం ఘన విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నటీమణి అభినయ, నటులు సునీల్, ఎస్‌జే సూర్య, సినీ హీరోలు నితిన్, విశాల్, దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో పాల్గొన్న ముత్యాల వెంకటేశ్వరరావు

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- ★ రాత్రి సమయంలో లారీలు, ట్రాక్టర్ల ద్వారా తరలింపు
- ★ కోతకు గురవుతున్న రైతుల పొలాలు
- ★ తాగు, సాగు నీటి బోర్లు ఇంకిపోతున్నాయని ఆందోళన
- ★ పట్టించుకోని రెవెన్యూ, పోలీసు అధికారులు

చౌడువాడలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలో ఇసుక రవాణా అడ్డు అదుపు లేకుండా తరలిపోతుంది. గవరవరం నుంచి మల్లంపాలెం కొల్లివీధి, మల్లం పాలెం, చౌడువాడ తదితర గ్రామాల పరిధిలో శారద నది నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నిత్యం ఇసుక రవాణా అవుతుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు టైర్ బండ్ల ద్వారా నది నుంచి గ్రామాల వరకు తీసుకొచ్చి, అక్కడ నిల్వ చేసి రాత్రి సమయంలో లారీలు, ట్రాక్టర్లకు అమ్ముతున్నారు. ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుంది.

గ్రామాలలో మూడు యూనిట్ల లారీ ఇసుక రూ.4వేలు రూ.5వేలు, వరకు, ట్రాక్టరు ఇసుక రూ.2వేలు నుండి రూ.2,500 వరకు విక్రయిస్తున్నారు. పగలు టైర్ బండ్ల ద్వారా తీసుకొచ్చిన ఇసుక పోగులు వేసి అమ్ముతున్నా ఏ ఒక్కరూ పట్టించుకోలేదని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా చౌడువాడ గ్రామంలో ఇసుక అక్రమ రవాణా ఎక్కువగా సాగుతుంది. ఒక్క చౌడువాడ గ్రామంలో 100 వరకు టైర్ బండ్లు ఉన్నాయి. రోజుకు 50 టైర్ బండ్ల వరకు శారద నుంచి ఇసుకను గ్రామానికి తరలించి వారి సొంత స్థలంలో పోగులు వేసి అమ్ముతున్నారు. రాత్రి ఎనిమిది గంటల నుంచి తెల్లవారుజామున ఐదు గంటల వరకు లారీలు, ట్రాక్టర్ల ద్వారా యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఓవర్ స్పీడ్‌తో లారీలు ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. రాత్రి సమయంలో ప్రజలు రోడ్డు మీదకు రావడానికి భయపడుతున్నారు.

శారదా నదిని గతంలో గవరవరం నుంచి గోవాడ వరకు బ్లాక్ జోనుగా ప్రకటించారు. ఈ మధ్యలో గ్రామాలకు తాగునీరు సరఫరా చేసే బోర్లు, బోరుబావులు ఉన్నాయి. ఇసుకను ఇష్టం వచ్చినట్లుగా తవ్వడం వలన బోరు బావులు, బోర్లు తేలిపోయి నీరు రాకుండా పోతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఇసుక తరలించడం వల్ల మల్లంపాలెం నుంచి జుత్తాడ వరకు శారదా నది రెండు వైపులా కోతకు గురై రైతుల సొంత భూములు వందలాది ఎకరాలు నదిలో కలిసిపోతున్నాయి. భూములు కోల్పోయిన రైతులు లబోదిబోమని గగ్గోలు పెడుతున్నా ఇసుక తరలింపు ఆపలేదు.

గ్రామాలలో జరుగుతున్న సిమెంట్ రోడ్లు, కాలువలు, సచివాలయ భవనాలు, సబ్ సెంటర్లు, ఆర్‌బికెలు, జగనన్న కాలనీల నిర్మాణానికి దగ్గర్లో ఉన్న నది నుంచి ఇసుక తెచ్చుకోవచ్చు. కాని ఇతర ప్రాంతాలకు ఇసుక తరలించరాదని ప్రభుత్వ అధికారులు చెబుతున్నా ఏ ఒక్క ఇసుక అక్రమదారుడు పట్టించుకోలేదు.

మల్లం పాలెం గ్రామ వద్ద శారదా నది నుంచి ఇసుకను టైర్ బండి ద్వారా తరలించినట్లయితే బండి ఒక్కంటికి వంద రూపాయలు చొప్పున ఆ గ్రామ ప్రజలు వసూలు చేస్తూ ఉన్నారు. గతంలో గ్రామాలలో ఇసుకను వేలం పాట పెట్టి ఆ డబ్బును గ్రామ అభివృద్ధికి, పండగలకు ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు కోట్లు విలువ చేసే ఇసుక తరలిపోతున్నా ఇటు గ్రామాలకు, అటు ప్రభుత్వానికి పైసా ఆదాయం రావడం లేదు.

శారదనది నుంచి ఇసుక ఎక్కడికి వెళ్తుందో చూడవలసిన బాధ్యత ఉన్న రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఉన్నా వారు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అవార్డు అందుకుంటున్న ఎన్‌టిపిసి అధికారులు

ఎన్‌టిపిసి సింహాద్రికి భద్రత అవార్డు

ప్రజాశక్తి-పరవాడ

ఎన్టీపీసీ సింహాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి భద్రత అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా, సేఫ్టీ అండ్ క్వాలిటీ ఫోరం 20వ సేఫ్టీ కన్వెన్షన్ భద్రత అవార్డును 2023కు గాను సింహాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి అందజేసింది. ఈ అవార్డును సింహాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ హెచ్‌ఆర్ విభాగం అధిపతి రుమా డి.శర్మ, భద్రతా విభాగం డిజిఎం పి.సదాశివారెడ్డి, భారత్ ప్రభుత్వ ఎక్స్ అఫీషియో కార్యదర్శి నవీన్ గులాటి నుంచి సోమవారం అందుకున్నారు.

కూల్చివేసిన గోడ ఇదే...

కొండ గెడ్డ గోడ కూల్చివేత

రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తుల దుశ్చర్య

ప్రజాశక్తి-వడ్డాది

బుచ్చయ్యపేట మండలం ఎల్‌బిపి.అగ్రహారం వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న కొండగెడ్డ గోడను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. ఎల్‌బిపి.అగ్రహారం వాటర్ ట్యాంక్ ఎదురుగా లోపూడి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 98లో ప్రైవేట్ వ్యక్తులు లేఅవుట్ల నిర్మాణాల కోసం భూమిని చదురు చేశారు. ఆ లేఅవుట్‌లకు వెళ్లడానికి దారి కోసమే బిఎన్.రోడ్డుకు ఆనుకొని ఉన్న కొండగెడ్డ గోడని రాత్రికి రాత్రి కూల్చివేసినట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో వర్షాలు పడితే కొండగెడ్డ నుండి నీరు ఉధృతంగా ప్రవహించి గ్రామం మునిగిపోయేది. దీని కోసం 30 ఏళ్ల కిందటే బిఎన్ రోడ్డుని అనుకొని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు గోడ నిర్మించారు. ఈ గోడను ఆదివారం రాత్రి సుమారు రెండు గంటల దాటిన తర్వాత జెసిబితో గుర్తు తెలియని వ్యక్తులు కూల్చేచేశారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి రాత్రికి రాత్రి గోడ కూల్చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, కొండగెడ్డ గోడను పునర్నిర్మించాలని, గెడ్డ నీరు గ్రామంలోకి రాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

లక్ష్మీదేవిపేటలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి-చోడవరం

స్థానిక లక్ష్మీదేవి పేటలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోమవారం పర్యటించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీల్లో నెరవేర్చిన వాటిని ప్రజలకు వివరించారు. ఇంకా పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ కుళాయిలు వేయడం జరిగిందని, చోడవడానికి అనుసంధానమైన అన్ని గ్రామాలకు కొత్తగా రోడ్లు వేస్తున్నామని చెప్పారు. అర్హులైన వారికి పథకాలు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ జి.సత్యనారాయణ, వార్డు సభ్యులు రాజు, జ్యోతుల రమేష్, పసుమర్తి మల్లిక్ పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



పాడి రైతు కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న రమణారావు

పాడి రైతు కుటుంబానికి బీమా చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - కశింకోట

మండలంలోని తాళ్ళపాలెం విశాఖ పాల సంఘం సభ్యులు విరోధి శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందడంతో విశాఖ డెయిరీ మంజూరు చేసిన లక్ష రూపాయలు బీమా చెక్కును శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు విశాఖ డెయిరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలసంఘం అధ్యక్షుడు గుమ్మడి నారాయణరావు, వైసిపి నాయకులు లగిశెట్టి గణేష్, ఇందలి ముసలి నాయుడు పాల్గొన్నారు.

పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసిన దృశ్యం

పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని చెరకాంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషకాహారం మాసోత్సవం నిర్వహించారు. వివిధ రకాల వంటకాలు ఆకుకూరలు కూరగాయలు పండ్లు స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెరకాం సర్పంచ్ వెన్నల చిన దేముళ్ళ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులకు వైయస్సార్ సంపూర్ణ పోషకాహారం కిట్లు పంపిణీ చేస్తున్నామని, వాటిని సద్వినియోగం సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ సుచరిత, ఆదిలక్ష్మి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉగ్గినపాలెంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళవారం చేపట్టనున్నారని కశింకోట మండల పరిషత్ అధ్యక్షురాలు కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముమ్మరంగా వరి నాట్లు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

గత వారం రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షానికి రైతులు వ్యవసాయ పనులలో బిజీగా ఉన్నారు. కొంతకాలంగా వర్షాలు పడకపోవడంతో కేవలం సాగునీటి వనరులున్న ప్రాంతాలలోనే వరి నాట్లు సాగాయి. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మెట్ట ప్రాంతాల్లోనూ వరి నాట్లు జరుగుతున్నాయి. మండలంలోని దిబ్బిడి, బుచ్చయ్యపేట, కందిపూడి, రాజాం, తురకలపూడి, సీతయ్యపేట, గున్నెంపూడి, కొండపాలెం, కేపీ అగ్రహారం తదితర ప్రాంతాల్లో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో వ్యవసాయ పనులు చేపట్టడానికి కూలీల కొరత ఏర్పడిందని పలువురు రైతులు వాపోతున్నారు.

వరి నారు తీస్తున్న మహిళా రైతు

కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం

రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్

దిలీప్‌కుమార్‌ను అభినందిస్తున్న మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి

చిత్త శుద్ధితో కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలను పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకొని, సముచిత స్థానం ఇస్తుందని రాష్ట్ర పరిశ్రమలు శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ (ఆంధ్రప్రదేశ్ దేశీయ జలమార్గముల ప్రాధికార సంస్థ) చైర్మన్‌గా నియమితులైన దంతులూరి దిలీప్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్‌ను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి అమర్నాథ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సెక్రెటరీ, సీఈవో ఎం.యువరాజ్, డైరెక్టర్ రెడ్డి, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, కలగా గున్నయ్య నాయుడు, జెడ్పిటిసి సభ్యులు దొండా రాంబాబు, పెతకంశెట్టి జోసెఫ్, గొల్లవిల్లి శ్రీను, భీశెట్టి జగన్, మాజీ కౌన్సిలర్లు రాజా సతీష్, పొందంకి సత్యారావు, లట్టాల మురళి, సకలా గోవింద, కెఎం నాయుడు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికైన

నాయుడుకు ఆర్థిక ప్రోత్సాహం

ప్రజాశక్తి-అనకాపల్లి : 14వ అంతర్జాతీయ బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికైన అనకాపల్లి జిల్లాలోని చీటికాడ వాస్తవ్యులు నమ్మి మారునాయుడుకు డైట్ కళాశాల చైర్మన్, వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ సోమవారం రూ.20వేలు ఆర్థిక ప్రోత్సాహం అందించారు. ఈ ఏడాది జూన్ 4న ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన గోవాలో నిర్వహించిన సెలక్షన్ ట్రైల్స్‌లో నమ్మి మారునాయుడు ప్రతిభ కనబర్చి నవంబర్ 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు సౌత్ కొరియా వొంజు నగరంలో జరుగు 14వ ప్రపంచ బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఫెడరేషన్ వారు పంపిన పత్రాన్ని మారునాయుడు అనకాపల్లిలో సోమవారం దాడి రత్నాకర్‌ని కలిసి చూపించారు. దీంతో రత్నాకర్ మారునాయుడిని అభినందించి, ప్రోత్సాహకంగా రూ.20వేలు అందించారు. మారునాయుడు ఆర్మీలో విధులు నిర్వహిస్తూ బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. 2022లో జరిగిన మిస్టర్ వరల్డ్ అండ్ మిస్టర్ ఏసియా పోటీల్లో

నాయుడును అభినందిస్తున్న రత్నాకర్

సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సారి తప్పక గోల్డ్ మెడల్ సాధించాలని, రాష్ట్రం, జిల్లా పేరు ప్రపంచ స్థాయిలో చిరస్థాయిగా ఉండేలా ఘనత సాధించాలని రత్నాకర్ ఆకాంక్షించారు. మారునాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా బడీ బిల్డింగ్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్(రి) సభ్యులు కూడా మారునాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక

గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

అయ్యన్నచారి మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును తట్టుకోలేక మండలంలోని ఆర్.భీమవరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన కుటుంబీకులు తెలిపారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆర్.భీమవరం గ్రామానికి చెందిన అప్పలబత్తుల అయ్యన్న చారి తెలుగుదేశం పార్టీ వీరాభిమాని. 30 సంవత్సరాలుగా టిడిపి కార్యకర్తగా పని చేస్తున్నాడు. చంద్రబాబుకు రిమాండ్ విధించిన నేపథ్యంలో టీవీలో వార్తలు చూస్తూ ఉండగా, ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత అయ్యన్నచారికి గుండెపోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నించేలోపే ఆయన మృతి చెందాడు. మృతునికి భార్య సత్యవతి, ఇద్దరు కుమారులు వెంకటేష్, నాగేశ్వరరావు ఉన్నారు. టిడిపి సీనియర్ కార్యకర్త మృతి చెందడంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మల్రెడ్డి బుజ్జి, మండల నాయకులు అయ్యన్నచారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఆర్డీవో కార్యాలయంలో వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి ఆధ్వర్యంలో ఆర్డీవో చిన్నికృష్ణ చేతుల మీదుగా సోమవారం వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ వినాయక చవితికి ఇళ్లల్లోనూ, వీధుల్లోనూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు పి సోమశేఖర్ పట్నాయక్, తాటికొండ శ్రీకాంత్, ఆళ్ల నాగేశ్వరరావు, కాండ్రేగుల సర్వేశ్వరరావు, పోలారపు లోకేష్, పెంటకోట వరప్రసాద్, మల్ల భోగలింగం తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన గురుకుల విద్యార్థులు

జాతీయస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -అనకాపల్లి

మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జంప్ రోప్ ఛాంపియన్ షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 9, 10, 11 తేదీలలో తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి జంప్ రోప్ ఛాంపియన్ షిప్ పోటీల్లో సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ చూపి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 12 ఇయర్స్ క్యాటగిరిలో సబ్ జూనియర్స్‌లో జి హేమంత్, కే సందీప్, పి సాయిచరణ్, ఎంపిక కాగా, 14 ఇయర్స్ విభాగంలో జూనియర్ కేటగిరికి చెందిన వై.సూర్యనారాయణ ఎంపికయ్యారు. వ్యాయామ ఉపాధ్యాయులు మదన్‌మోహన్, ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లు, మహేంద్ర పట్నాయక్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కర్రి గంగాధర్, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం

ప్రజాశక్తి-దేవరాపల్లి

అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అటవీశాఖ రేంజర్ శ్రీకాంత్ సోమవారం అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అటవీ శాఖలో విధులు నిర్వహించి తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ వాళ్లను ఆదర్శంగా తీసుకుని విధి నిర్వహణలో ఎన్ని ప్రమాదాలు వచ్చినా నిలబడి అటవీ శాఖకు గుర్తింపు తీసుకురావాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

బీమా నమోదు శిబిరాలు

ప్రజాశక్తి- దేవరాపల్లి

మండలంలోని ఎం.ఆలమండ, కొత్తపెంట గ్రామ సచివాలయాల్లో గృహ సారధులకు బీమా నమోదు శిబిరాలను ఎం.అలమండ సర్పంచ్ దాడి జగన్, కొత్తపెంట సర్పంచ్ రొంగలి (నీలిమా) వెంకటరావు, సచివాలయ కన్వీనర్ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి కేవీ రమణ మాట్లాడుతూ గృహ సారధులకు ఏ విధంగా బీమా నమోదు చేయాలో జెసిఎస్ సైన్యం ఆప్ ద్వారా కన్వీనర్లకు శిక్షణ ఇచ్చారు. కొంతమంది గృహసారధులకు సచివాలయ కన్వీనర్ల చేత బీమా నమోదును చేయించారు. మంగళవారం నాగయ్యపేట, కాశీపురం గ్రామాల్లో బీమా నమోదు శిబిరాలు జరుగుతాయని కెవి.రమణ తెలిపారు.

మృతుని కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి- దేవరాపల్లి

రైవాడ రిజర్వాయర్‌లో ఇటీవల పడవ ప్రమాదానికి గురై అకాల మరణం చెందిన రైవాడ గ్రామానికి చెందిన చల్లా వెంకట జోగారావు కుటుంబానికి బీమా సొమ్మును సోమవారం అందజేశారు. వైఎస్ఆర్ బీమా పథకంలో భాగంగా అంత్యక్రియలు ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 వేలు దేవరాపల్లి వైస్ ఎంపీపీ ఉగ్రోకల గంగాభవాని అప్పారావు, సర్పంచ్ చల్లా లక్ష్మీ నాయుడు, చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజేస్తున్న వైస్ ఎంపిపి తదితరులు

టిడిపి బంద్ ప్రశాంతం

-పలుచోట్ల మూతపడ్డ కార్యాలయాలు, దుకాణాలు

అనకాపల్లిలో పీలా హౌస్ అరెస్టు

ప్రజాశక్తి-యంత్రాంగం:టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టు నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో బంద్ ప్రశాంతంగా జరిగింది.పాఠశాలలు, బ్యాంకులు, పలు కంపెనీలు మూతపడ్డాయి

అనకాపల్లి:పట్టణంలో పలు దుకాణాలు స్వచ్ఛందంగానే మూసివేశారు. విద్యాసంస్థలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. చిరు వ్యాపారులు బంద్‌కు సహకరించారు. టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయం, నెహ్రూ చౌక్ జంక్షన్, రింగ్ రోడ్డు జంక్షన్ తదితర ప్రాంతాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున నిరసనలు తెలిపారు. టిడిపి, జనసేన కార్యకర్తలు జీపులు, ద్విచక్ర వాహనాలపై ర్యాలీలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోడి వెంకట్రావు, కోట్ని రామకృష్ణ, బొడ్డేడ మురళి, దూలం ప్రసాదు పాల్గొన్నారు. బంద్ సందర్భంగా టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ శాసనసభ్యులు పీల గోవింద సత్యనారాయణ, నాయకులు మళ్ల సురేంద్రను పోలీసులు ముందస్తుగానే గృహ నిర్బంధం చేశారు.

కశింకోట : మండలంలో పాఠశాలలు, బ్యాంకులు, పలు కంపెనీలు మూతపడ్డాయి. తాళ్లపాలెంలో టిడిపి మండల అధ్యక్షుడు కాయలు మురళిని హౌస్ అరెస్టు చేశారు. సుందరయ్యపేట జెసిబి కంపెనీ ముందు నిరసన తెలిపారు. కశింకోట, పల్లపుసోమవరం, చింతలపాలెం, తేగాడ, విస్సన్నపేట, బయ్యవరం తదితర గ్రామాల్లోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. టిడిపి నాయకులు నైనంశెట్టి రమణరావు, పెంటకోట రాము, సిరిరెడ్డి శ్రీనివాసరావు, గొంతుని నాగరత్నం పాల్గొన్నారు.

యలమంచిలి : మెయిన్‌రోడ్డులోని వ్యాపార, వాణిజ్య సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఎల్‌ఐసి, బ్యాంకులు లావా దేవీలు నిలిపివేశారు. ప్రభుత్వ , ప్రైవేటు విద్యా సంస్థల్ని ఆందోళనకారులు వెళ్లి మూసివేయించారు. స్థానిక మెయిన్ రోడ్డులో టిడిపి, జనసేన నాయకులు బైక్ ర్యాలీ చేశారు. బస్టాండ్‌లో రాస్తారోకో నిర్వహించడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అరెస్టు చేశారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కొలకలూరి విజయ్‌బాబు, శ్రీనివాస్, శివనారాయణ పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : స్థానిక మెయిన్ రోడ్‌లో టిడిపి ధర్నా కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ ఆవరణలో టిడిపి నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టిడిపి నాయకులు భీమరశెట్టి శ్రీనివాసరావు, దొడ్డి శ్రీనివాసరావు, విజయ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రాంబిల్లి : బంద్ సందర్భంగా టిడిపి నాయకులు మండల అధ్యక్షులు దినిబాబు ఆధ్వర్యాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. జనసేన మండల అధ్యక్షులు పప్పుల నూకన దొర, జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. నాయకులను రాంబిల్లి ఎస్‌ఐ దీనబంధ్ ఆధ్వర్యాన పోలీసులు అరెస్టు చేశారు.

చోడవరం : చోడవరంలో దుకాణాలను మూసివేశారు. ఎల్‌ఐసి, ఆంధ్ర, యూనియన్ బ్యాంక్‌లు, ప్రైవేట్ బ్యాంకులు,పాఠశాలలు, సినిమా థియేటర్లు మూత పడ్డాయి. టిడిపి నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు.

బుచ్చయ్యపేట : మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వాణిజ్య బ్యాంకులు, వ్యాపార సముదాయాలు, సచివాలయాలు మూతపడ్డాయి. రాజాం సీతయ్యపేట దిబ్బిడి బుచ్చయ్యపేట సెంటర్లలో కార్యకర్తల ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోకవాడ కోటేశ్వరరావు, కోరుకొండ రవికుమార్, డొంకిన అప్పలనాయుడు పాల్గొన్నారు.

విశాఖలో ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న గంటా

వడ్డాది : వడ్డాదిలో బ్యాంకులు, స్కూళ్లు మూతపడ్డాయి. వడ్డాది టౌన్ అధ్యక్షుడు దొండా నరేష్ ఆధ్వర్యంలో వడ్డాది నాలుగు రోడ్ల కూడలిలో నిరసన తెలియజేశారు.

దేవరాపల్లి : మండలంలోని కాశీపురం, దేవరాపల్లి నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ఎస్ఐ డి.నాగేంద్ర టిడిపి నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిస్తుండగా, మహిళలు జీపుకు అడ్డుకున్నారు. దీంతో ఎస్సై అరెస్టు చేసిన వారిని విడిచిపెట్టారు. టిడిపి మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, గొర్లి దేవుళ్ళను అరెస్టు చేశారు.

కె.కోటపాడు : మండల కేంద్రంలో టిడిపి నాయకులు బంద్ చేపట్టారు. కొంత సేపు స్వచ్ఛందంగా దుకాణాలు, హోటల్లు మూసివేశారు. మాజీ జెడ్పిటిసి అప్పలనాయుడు ఆధ్వర్యంలో శివాలయం వద్ద పూజలు నిర్వహించారు.

సబ్బవరం : మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు, షాపులను టిడిపి నేతల బంద్ చేయించారు. దీంతో సిఐ రంగనాథం ఆధ్వర్యాన టిడిపి నేతలను అరెస్టు చేశారు. నాయకులు మిడతత మహాలక్ష్మి నాయుడు, బాబురావు, దేముడు బాబు, సూర్యప్రకాష్ రావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : అచ్యుతాపురంలో దుకాణాలు, హోటల్స్, కిరాణా షాపులు, ప్రభుత్వ పాఠశాలలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలను మూసి వేయించారు. టిడిపి కార్యకర్తలు ర్యాలీ చేశారు. టిడిపి నేతలు రాజాన రమేష్ కుమార్, జనపరెడ్డి నరసింహారావు, జనసేన నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, ఎం.శ్రీవేణి పాల్గొన్నారు. టిడిపి నేత ప్రగడ నాగేశ్వరరావును గృహ నిర్బంధం చేశారు.

పరవాడ : పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్‌లో టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్న ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. దీంతో పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో రంగబిల్లి గోపాలకృష్ణ, ఇందల కొండలరావు, పైలా చిన అక్కునాయుడు పాల్గొన్నారు.

నక్కపల్లి: నక్కపల్లి లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన బంద్ కు జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొన్నారు. నక్కపల్లి లో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌ను సిఐ అప్పన్న, ఎస్ఐ శిరీష ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు.మండలంలో ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. దుకాణాలను, పాఠశాలలను మూసి వేయించారు. ఉపమాకలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, పార్టీ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి ,ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి శ్రీను, దొరబాబు గ్రామంలో ఉన్న షాపులను, బ్యాంకును మూసి వేయించారు.

యస్.రాయవరం:మండలంలో పలు చోట్ల టిడిపి నాయకులను ముందస్తుగా పోలీసులు గృహ నిర్బంధనం చేసారు. మండలంలో పార్టీ నాయకులను గృహ నిర్బంధం చేశారు. మాజీ ఎంపీపీ మేజర్ వినోద్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, మండల పార్టీ మాజీ అధ్యక్షులు నల్లపురాజు వెంకటపతి రాజు, నాయకులు అల్లు నరసింహమూర్తి, అల్లు మోహన్ రావు, గుర్రం రామకృష్ణ, కోన అప్పలరాజు తదితరులను గృహ నిర్బంధం చేశారు.

మండలం కేంద్రం రాయవరంలో ప్రభుత్వ పాఠశాలను మూసివేయిస్తున్న గ్రామంలో నాయకులను పోలీసులు అడ్డుకోవటం జరిగింది. మండలంలో పెట్టుగొల్లపల్లి, సర్వసిద్ధి, పోలవరం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను అంగనవాడి సెంటర్లను టిడిపి నాయకులు మూసివేయించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు వెంకటపతి రాజు, నాయకులు కందుల వెంకటేశ్వరరావు, గోవిందరావు, కోన రామ్మోహన్, సోమిరెడ్డి రాజు పాల్గొన్నారు.

రావికమతం: మండల కేంద్రంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఉదయాన్నే టిడిపికి చెందిన కార్యకర్తలు షాపులు స్వచ్ఛందంగా మూయాలని కోరడంతో మూతపడ్డాయి. అనంతరం షాపులను యథావిధిగా తెరిచారు. ఆర్టీసీ బస్సులు ఉదయం నుంచి యథావిధిగా నడిపారు. మండలంలో తట్టబంద సర్పంచ్ గోకి వాడ రమణను పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

కొత్తకోట: టిడిపి నాయకులు సోమవారం చేపట్టిన బంద్‌కు రావికమతం మండలం లో మిశ్రమ స్పందన లభించి చింది. మండలంలో కొత్తకోట, దొండపూడి, టి.అర్జాపురం, మే డివాడ, రావికమతం గ్రామాలలో స్థానిక టిడిపి నాయకులు ర్యాలీ లు నిర్వహించి దుకాణాలను బంద్ చేయించా రు.ఆయా గ్రామాలలో స్థానిక టిడిపి నాయకుల విజ్ఞప్తి మేరకు దుకాణాలు మూసి బంద్ కు సహకరించారు. మండల టిడిపి అధ్యక్షులు రాజాన కొండ నాయుడును హౌస్ అరెస్టు చేశారు. ఈ బంద్‌లో టి.అర్జాపురం సర్పంచ్ ఎం.అర్జున, మర్రి వలస సర్పంచ్ పాత్రుడు, కొత్తకోట, దొండపూడి మాజీ సర్పంచ్‌లు కోట నీలవేణి గోవిందరావు, వై ఆచారి, టిడిపి నాయకులు కోట సత్తిబాబు, ఉగ్గిన శ్రీను, గాలి రమణ, తాతాజీ, బంటు శ్రీను, పలువురు పాల్గొన్నారు.

కోటవురట్ల:. మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రిమాండ్ నేపథ్యంలో టిడిపి ఇచ్చిన బందు పిలుపు మేరకు సోమవారం శ్రేణులు విజయవంతం చేశారు. దుకాణ సముదాయాలను మూయించడంతో పాటు విద్యాసంస్థలు బందులో పాల్గొన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలను బ్యాంకులను మధ్యాహ్నం వరకు సేవలు నిలిపివేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు జానకి శ్రీను, వేచలపు జనార్దన, పి సూర్యారావు, తిరుమలరావు, సుంకర బాబ్జి, భాస్కర్‌రావు, సూర్య ప్రకాష్, పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రిమాండుకు నిరసనగా సోమవారం బందు పాటించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం రాత్రి పిలుపునివ్వడంతో పార్టీ నేతలు ఉదయం 7 గంటల నుండి రోడ్లపైకి చేరుకున్నారు. నర్సీపట్నంలో షాపులు, హోటల్లు, పెట్రోల్ బంకులు, సినిమా హాల్స్ తదితర వ్యాపార సంస్థలన్నీ స్వచ్ఛందంగా మూతపడ్డాయి. బందులో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. స్థానిక అబీద్ సెంటర్, పెద్ద బొడ్డేపల్లి, ఆర్టీసీ కాంప్లెక్స్, ఐదు రోడ్ల జంక్షన్, అయ్యన్న ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మూతపడ్డాయి. ధర్మసాగరంలో జడ్పిటిసి శుకల రమణమ్మ ను గృహ నిర్బంధం చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగ స్వామిని గృహ నిర్బంధం చేశారు. చెట్టుపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన చేస్తూ బందు పాటించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు దనిమి రెడ్డి మధు , శ్రీకాంత్, లాలం మురళి, పైల గోవిందు మాట్లాడుతూ, రాజకీయ కక్షతోనే చంద్రబాబును అరెస్టు చేసారన్నారు.

గాజువాక : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాతగాజువాక జంక్షన్‌లో బంద్ నిర్వహించారు. పాత గాజువాక నుంచి కొత్తగాజువాక వరకు టిడిపి నేతలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, టిడిపి నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఈ తోపులాటలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావులను పోలీసులు బలవంతంగా నెట్టేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇరువురిని వ్యాన్ ఎక్కించారు. తర్వాత మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో పాటు 30 మంది కార్యకర్తలను అదుపులోకి తీసుకుని, వ్యాన్‌లో స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్ తరలించారు. వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. రాత్రి ఏడుగంటల తర్వాత విడిచిపెట్టారు.

పద్మనాభం : చంద్రబాబు అరెస్ట్ నిరసనగా పద్మనాభం జంక్షన్‌లో టిడిపి నేతలు నిరసన చేపట్టారు. పాఠశాలలు బ్యాంకులు మూసివేశారు, పోలీసులు జోక్యం చేసుకుని పలువురు నేతలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తెలుగుమహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లీలావతి, నేతలు నందేశ్వరరావు, సత్యనారాయణ శ్రీను, అప్పలనాయుడు ఉన్నారు.

ఆనందపురం : చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి, జనసేన నేతలు, కార్యకర్తలు వేములవలస కూడలిలో ఉమ్మడిగా ధర్నా చేపట్టారు. అనంతరం నిరసన ర్యాలీ నిర్వహించగా, పోలీసులు అడ్డుకున్నారు.

గోపాలపట్నం :తెలుగుదేశంఅధినేత చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పిలుపుమేరకు గోపాలపట్నంలో బంగారువర్తకులు, ఇతర వ్యాపారులు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. అధికసంఖ్యలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

నర్సీపట్నంలో మూతపడ్డ షాపులు

మధురవాడ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి శ్రేణులు బంద్ చేపట్టారు. జనసేన,సిపిఐ సంపూర్ణ మద్దతు తెలిపాయి. 4,5,6 వార్డుల టిడిపి నేతలు బోయి శ్రీను, డి.శ్రీను, జి. ఆనంద్‌బాబు, ఎన్. సూర్య ప్రకాష్, గోపి తదితర నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. మరి కొంతమందిని గృహనిర్బంధం చేశారు. 5వ వార్డుటిడిపి నేత మొల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో కొమ్మాది కూడలి వద్ద జాతీయ రహదారి పై నిరసన చేపట్టారు.భీమిలి జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, చంద్రరావు, పిళ్లా శ్రీను, జనసేన కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

తగరపువలస : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పలుచోట్ల నిరసన, ఆందోళనలు, ర్యాలీలు నిర్వహించారు. తగరపువలస జంక్షన్‌లో టిడిపి నిరసనకు జనసేన సంఘీభావం ప్రకటించి పాల్గొంది. జన సేన నాయకులు నవిరి రాజు, సతీష్, రామోజీ, ఎన్ శంకర్ రెడ్డి, గుడివాడ కిరణ్ సురేష్, నానాజీ, కొయ్య శ్రీనురాజు, వాసు పాల్గొన్నారు

చిప్పాడ జంక్షన్‌లో బంద్‌లో పార్టీ నేతలు కొయ్య రమేష్ రెడ్డి, చుక్క శివాజీ, అప్పలస్వామి పాల్గొన్నారు

భీమిలి నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి కోరాడ రాజబాబును సోమవారం నగరంలోని అతని నివాసంలో పోలీసులు మళ్లీ హౌస్ అరెస్ట్ చేశారు.

భీమిలిలో బంద్ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు డిఎవిఎన్ రాజు, నాల్గో వార్డు అధ్యక్షులు పాసి నరసింగరావు, గాడు అప్పలనాయుడు, ఎంపిటిసి కోరాడ రమణ, కారి అప్పారావు, గరికిన ఎల్లయ్య, కొక్కి రి అప్పన్నలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

సింహాచలం: చంద్రబాబు రిమాండ్‌ను నిరసిస్తూ సింహాచలం కూడలిలో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. టిడిపి వార్డు అధ్యక్షులు పంచదార శ్రీనివాసరావు, నాయకులు రౌతు రాంబాబు గుసిడి అవినాష్ అప్పల నరసయ్య బంతి శ్రీను జనసేన నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ : టిడిపి విశాఖ జిల్లా కార్యాలయం ఎదురుగా ఉన్న మార్గంలో జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రయత్నించారు. అప్పటికే అక్కడ మోహరించి ఉన్న పోలీసులు అడ్డుకొని పలువురు నేతలను అరెస్ట్ చేశారు. ముందుగా పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కొంతసేపు నిరసన తెలిపారు. చంద్రబాబు అరెస్ట్ అన్యాయమని, జగన్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ముఖ్య మంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అరెస్టయిన వారిలో డేవిడ్, సురేంద్ర, సురేష్ తదితరులు ఉన్నారు. వీరందరిని త్రీ టౌన్ స్టేషన్‌కు తరలించారు.

ఎంవిపి కాలనీ : మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవిపి కాలనీలోని ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలియజేశారు. "వి స్టాండ్ విత్ సిబిఎన్ సర్" అనే నినాదంతో నిరసనలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపరులు పాలనచేస్తే నీతిపరులు జైలు పాలు అవుతారనే మాట గుర్తు కొస్తుందన్నారు. ఈ కేసులో అంతిమ విజయం చంద్రబాబుదేనన్నారు.

సింహాచలంలో బంద్‌లో పాల్గొన్న నేతలు

పరీక్షిస్తున్న వైద్యులు

గ్రామీణులకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోటలో సోమవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించారు. పేద ప్రజలందరికీ గ్రామస్థాయిలోనే ఉచిత వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య సదుపాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందని వైద్యాధికారి మోహిని సురేఖ తెలిపారు. మండలంలో కొత్తకోట -2 సచివాలయం పరిధిలో ఏర్పాటు చేయగా ఈ శిబిరంలో 50 మంది రోగులకు డాక్టర్ మోహిని సురేఖ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్యం గ్రామస్థాయిలో పేద ప్రజలందరికీ క్వాలిఫైడ్ ఎంబిబిఎస్ డాక్టర్ ద్వారా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరం వద్దకు రావటానికి అవకాశం లేనటువంటి, దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న మట్టా రాములమ్మ ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈవో పాతాళ రామారావు, ఎం ఎల్ హెచ్ పి సౌజన్య, ఏఎన్ఎం వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రాజు, ఆశా కార్యకర్తలు రాము, శ్రీదేవి, రామలక్ష్మి పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

జాతీయ స్థాయి యోగా పోటీలకు
శ్రీ ప్రకాష్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -పాయకరావుపేట:యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఈ నెల 9, 10వ తేదీలలో కర్నూల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 48 వ రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 10 -12 విభాగంలో బి. దేవాన్ష్ నాయుడు(7 వ తరగతి) ప్రథమ స్థానాన్ని, జి.సోమ సూర్య చరణ్(6 వ తరగతి) ద్వితీయ స్థానాన్ని, అండర్ 8-10 విభాగంలో సిహెచ్. జయదీప్ (4 వ తరగతి) ద్వితీయ స్థానాన్ని, అండర్ 12-14 విభాగంలో జి.హర్ష వర్ధిని (8 వ తరగతి) తృతీయ స్థానాన్ని సాధించారు.నవంబర్ 23 నుండి 26 వరకు అస్సాం రాష్ట్రం గౌహతి లో జరుగనున్న జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారని విద్యా సంస్థల సీనియర్ ప్రిన్సిపల్ ఎం. వి. వి.ఎస్ మూర్తి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి. కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సి.హెచ్ విజయ్ ప్రకాష్, అకడమిక్ ఇంచార్జిలు ఎం.అపర్ణ, కె.లక్ష్మీ నీలాదేవి, సంధ్యారాణి, యోగా గురువులు తదితరులు అభినందించారు.ల



పాఠశాలల ఆవరణలో మురుగునీటి కాలువ

పాఠశాల నుంచి ప్రవహిస్తున్న మురుగునీరు

ప్రజాశక్తి-కోటవురట్ల:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ మిషన్, జగనన్నస్వచ్ఛ సంకల్ప అంటూ వివిధ కార్యక్రమాలు ద్వారా ప్రచార ఆర్భాటాలు తప్పించి ఎక్కడ పూర్తిస్థాయిలో అమలు కాలేదు. ఈ కార్యక్రమం పేరుతో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఫోటోలు అప్లోడ్ చేస్తున్నా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మాత్రం మెరుగు పడలేదనేది అనేది జగమెరిగిన సత్యం. స్థానిక సంస్థలను పంచాయతీలను ఆర్థికంగా బలహీన పరుస్తూ 14, 15 వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచులకు తెలియకుండా దారి మళ్లించడం ప్రధాన కారణం అంటూ సర్పంచులు నిరసనలు, ఆందోళనలు చేపడుతున్నారు.

పంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికులకు సైతం జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది.గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య అధ్వానంగా దర్శనిమిస్తుంది. బికే పల్లి, చౌడవాడ పంచాయతీ పరిధిలో మురికి కాలువ నేరుగా మండల పరిషత్ పాఠశాలలో నుంచి వెళుతుంది. ఇక్కడ కాలువ నిర్మించేందుకు సైతం అధికారులు శ్రద్ధ చూపక పోవడం విశేషం. దీంతో పాఠశాల ఆవరణ మురికి కూపంగా తయారు కావడంతో పాటు పారిశుధ్యం తిష్ట వేసింది. విద్యార్థులు, సిబ్బంది దోమల బెడద దుర్గంధం తో అవస్థలు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పారిశుధ్య మెరుగు పరచాలని కోరుకుంటున్నారు.

ఈ విషయంపై స్థానిక పంచాయతీ విస్తరణాధికారి సుబ్రహ్మణ్యంను వివరణ కోరగా కాలువల నిర్మాణానికి అంచనాలు రూపొందించామని, నిధులు మంజూరు కాగానే పనులు మొదలు పెడతామన్నారు.

చౌడువాడ పాఠశాల ఆవరణలో మురుగునీరు

సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వరప్రసాద్‌కు అవార్డు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్(ఎపిపిటిఎ) తరుపున దక్షిణ భారతదేశ ఐకాన్ టీచర్‌గా ఎస్.రాయవరం వినయ్ విద్యా సంస్థల నుండి కొనగాని వరప్రసాద్ ఎంపికయ్యారు. సెప్టెంబర్ ఐదున గురుపూజోత్సవం సందర్భంగా దక్షిణ భారత దేశం నుండి 400 మంది ప్రైవేట్ టీచర్స్ ఎంపికయ్యారు. కాగా వారికి ఆదివారం గుంటూరులో నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రజా ప్రతినిధులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అవార్డులు అందజేశారు. వరప్రసాద్ కు అవార్డు వచ్చినందుకు వినయ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ బత్తుల వాసు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

వ్యక్తి మృతిపై ఫిర్యాదు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని గొడిచెర్లలో తన తండ్రి టేకు ఈశ్వరరావు (49) ప్రమాదవశాత్తు మెట్లు పై నుండి జారిపడి మృతి చెందినట్లు మృతుని కుమారుడు మణికంఠ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన తండ్రి ఈశ్వరరావు తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడని ఆదివారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళుతుండగా మెట్లపై జారి పడి గాయపడడంతో ,తీవ్ర రక్తస్రావం అయిందని తెలిపారు. వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని మణికంఠ పోలీసులకు ఫిర్యాదు చేశాడు . ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి-విశాఖపట్నం : జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాంలో ఈ-కేవైసీ ప్రక్రియ చాలా ముఖ్యమైన అంశమని, అర్జీదారుని సమస్య పరిష్కరించిన తర్వాత దీనికి సంబంధించిన ఈ-కేవేసి తప్పక చేయాలని చెప్పారు. కొన్ని శాఖలలో రీ ఓపెన్ కేసులు ఎక్కువగా ఉన్నాయని, ఎప్పటికప్పుడు పరిష్కరించి రీ ఓపెన్ కాకుండా చూడాలని ఆదేశించారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలో పెండింగ్‌లో ఉండకూడదని చెప్పారు. పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. పిటీషనర్లకు సకాలంలో సంతృప్తికర సమాధానం ఇవ్వాలని చెప్పారు. జగనన్నకు చెబుదాం అర్జీలపై సంబంధిత అధికారి 24 గంటల్లోగా పరిశీలించి పరిష్కరించి తగు చర్యలు చేపట్టాలన్నారు. జెకెసిలో పిటిషన్లు పెండింగ్ ఉండకుండా సంబంధిత అధికారి శ్రద్ధగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 144 విజ్ఞప్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పోలీస్, జివిఎంసి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్

క్రికెటర్ రవణిని ప్రోత్సహిస్తాం

ప్రజాశక్తి-పాడేరు: అంధుల అంతర్జాతీయ క్రికెటర్ రవణిని అన్ని విధాల ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. హుకుంపేట మండలం మెరక చింత పంచాయతీ రంగసింగపాడు గ్రామానికి చెందిన రవణి అంధుల అంతర్జాతీయ క్రికెట్‌లో సత్తాచాటి భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసి తన క్రీడా ప్రయాణాన్ని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియ జేసారు. రవణి క్రికెట్‌లో రాణించడం మన్యానికి గర్వకారణమన్నారు. డిగ్రీ వరకు చదువు కోవాలని సూచించారు. తాను కూడా క్రికెట్ ఆడతాను క్రికెట్‌పై ఆసక్తి ఎలా కలిగిందని అడిగారు. పాఠశాలలో టీచర్, ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో ముందుగా అథ్లెటిక్స్, ఆతరువాత క్రికెట్‌పై ఆసక్తి కలిగిందని ఆమె చెప్పింది.ప్రతీ పాఠశాలలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరింది. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, రవణి తల్లిదండ్రులు గోపాల క్రిష్ణ, చిట్టెమ్మ పాల్గొన్నారు.